
సూర్య
www.suryaa.com
ఆదివారం
29.10.2023




# వందేళ్ల ఆంధ్ర మెడికల్ కాలేజ్

## ఛైర్మన్‌తో ముఖాముఖి



**గత 52 రోజులుగా రాజమండ్రి జైల్లో ఉంటున్న మాజీ సిఎం చంద్రబాబుకు స్కిల్ డవలప్‌మెంట్ కేసులో బెయిల్ రావట్లేదెందుకు? ఆదిశగా చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయెందుకు? కాస్తవివరంగా చెప్పండి సార్**

**– కే. విజయకుమార్, హైదరాబాద్**

మీరన్నది నిజమే విజయ్‌గారూ... అయితే తొలినాళ్లలో సిబిఎన్ బెయిల్ కన్నా ఏ17 పైనే దృష్టి సారించి క్వాష్ వేయటం గమనార్హం. తాజాగా బెయల్ పిటీషన్ దాఖలు చేసారు. ఇది నాట్ బిఫోర్‌మీ అంటూ ధర్మాసనం లోని జడ్జి తప్పుకున్నారు. ఈ క్రమంలో ఈ పిటీషన్ ప్రధాన న్యాయమూర్తిని ,చేరింది. ఈ దశలో ఏపీ హైకోర్టు రోస్టర్‌లో మార్పులు జరిగాయి. న్యాయమూర్తులు విచారించే కేసులకు సంబంధించిన సబ్జెక్టులను మారుస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఇటీవల కొత్తగా నలుగురు జడ్జిల రాకతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఆదేశాలతో రిజిస్ట్రార్ రోస్టర్‌లో మార్పులు చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.. అన్ని బెయిలు పిటిషన్లు, 2019 నుంచి దాఖలైన క్రిమినల్ రివిజన్ కేసులు, మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీల కేసుల విచారణను జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావుకు కేటాయించారు. చంద్రబాబు దాఖలు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రధాన బెయిలు పిటిషన్, మధ్యంతర బెయిలు కోసం దాఖలుచేసిన అనుబంధ పిటిషన్ జస్టిస్ మల్లికార్జునరావు వద్ద సోమవారం విచారణ జాబితాలోకి వచ్చాయి. జస్టిస్ బీఎస్ భానుమతికి హోంశాఖకు చెందిన ఎఫ్ఐఆర్/ఛార్జిషీట్ల క్వాష్ పిటిషన్లను అప్పగించారు. ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలంటూ 2022 నుంచి దాఖలైన పిటిషన్లపై ఆమె విచారణ చేయనున్నారు. హైకోర్టు జడ్జిగా తాజాగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌కు సింగిల్‌బెంచ్ కేటాయించారు. ఏసీబీ, సీబీఐ కేసుల విషయంలో 2014 వరకు నమోదైన పిటిషన్లను విచారించే బాధ్యతను అప్పగించారు.
ఇప్పటివరకు బెయిలు పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ కె సురేష్‌రెడ్డికి.. ఎఫ్ఐఆర్, అభియోగపత్రాలను కొట్టేయాలంటూ 2017 వరకు దాఖలైన పిటిషన్లను విచారణ చేసే బాధ్యతను అప్పగించారు. 2018 వరకు దాఖలైన క్రిమినల్ అప్పీళ్ల విచారణను కేటాయించారు. ఇప్పటివరకు ఎఫ్ఐఆర్‌ల కొట్టివేత పిటిషన్లపై విచారణ చేసిన జస్టిస్ కె శ్రీనివాసరెడ్డికి.. ఒరిజినల్ సివిల్ దావాలు, ఒరిజినల్ పిటిషన్లు, వాణిజ్య సంబంధ కేసులు, కంపెనీ అప్లికేషన్లు, కంపెనీ పిటిషన్లు, 2017 వరకు దాఖలైన క్రిమినల్ అప్పీళ్లు, తదితర సబ్జెక్టులను విచారించే బాధ్యతను అప్పగించారు.

తాజాగా జడ్జిలు మరో ముగ్గురు.. సీనియర్ జడ్జిలతో కలిసి డివిజన్ బెంచ్ పంచుకునేలా రోస్టర్ నిర్ణయించారు. జస్టిస్ ఏవీ శేషసాయితో జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ యు.దుర్గాప్రసాదరావుతో జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్‌తో జస్టిస్ న్యాపతి విజయ్ డివిజన్ బెంచ్‌లో కేసులను విచారణ చేస్తారు. ఇదిలా ఉంటే హైకోర్టు జడ్జిలు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ దుప్పల వెంకటరమణ బదిలీపై వేరే హైకోర్టులకు వెళుతున్నందున ఈ రోస్టర్‌లో కూడా ఒకటి రెండు రోజుల్లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది అంటున్నారు. వారు వెళ్లిన తరువాత తాజా రోస్టర్‌లో కేటాయించిన సబ్జెక్టులను ఇతర న్యాయమూర్తులకు కేటాయిస్తారు. అలాగే కర్ణాటక హైకోర్టు నుంచి బదిలీపై వస్తున్న జస్టిస్ జి.నరేంద్ర ఇక్కడ ప్రమాణం చేసిన తరువాత ఆయనకు కొన్ని సబ్జెక్టులను కేటాయించాల్సి ఉంటుంది. దీంతో తాజా రోస్టర్‌లో కొద్దిపాటి మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈదశలో బాబు బెయిల్ లో ఊరటదక్కే అవకాశం ఉందన్నది నా అభిప్రాయం.

**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ఆరంభిస్తోంది. ప్రస్తుతం అన్ని ప్రయివేటు టెలికాం సంస్థలు 5జి లతో దూసుకుపోతున్నాయి కదా? ఈ క్రమంలో బీఎస్ఎన్ఎల్ 4జీ సక్సెస్ చూస్తుందంటారా?**

**–డా. వి. ప్రవీణ్ కుమార్, విజయవాడ**

నిజమే... మీ తరహాలో అనేక మందిలో ఈ సందేహాలున్నాయి ప్రవీణ్ గారూ.. వినియోగదారులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నుంచి బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు సంస్థ అధికారులు ప్రకటించారు. బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు తొలుత పంజాబ్ నుంచి ప్రారంభిస్తామని వెల్లడించారు. పంజాబ్‌లో జరుగుతున్న ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ బీఎస్ఎన్ఎల్ 4జీ సీఎండీ పీకే పూర్వార్ బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల అంశం వెల్లడించారు. అయితే స్థానిక ఆపరేటర్లు 5జితో దూసుకుపోతున్నప్పటికీ బీఎస్ఎన్ఎల్ 4జీ మాత్రం తన ప్రత్యేకత నిలుపుకుంటుందన్న నమ్మకం ప్రజలలో ఉంది.

## లెజెండ్

# హిందూ మతాన్ని స్వీకరించిన తొలి విదేశీ మహిళ సిస్టర్ నివేదిత



వివేకానందుడి బోధనలకు ప్రభావితమై హిందూ మతాన్ని స్వీకరించిన మొదటి విదేశీ మహిళగా సిస్టర్ నివేదిత చరిత్రను సృష్టించింది. మహిళలకు సరైన విద్యావకాశాలు కల్పించి విద్యా వంతులను చేసినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించిన సిస్టర్ నివేదిత మహిళా విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసింది. ఐర్లాండ్‌లోని కౌంటీ టైరాన్‌లో 1867 అక్టోబర్ 28న ఆమె జన్మించింది. తండ్రి శామ్యూల్ రిచ్‌మండ్ నోబుల్, తల్లి ఇసాబెల్. స్కాట్లాండ్‌కు చెందిన వాళ్లు ఐర్లాండ్‌లో స్థిరపడ్డారు. మత బోధకుడైన శామ్యూల్ కూతురికి తరచు మానవసేవ గురించి చెప్పేవారు. అయితే, ఆమెకు పదేళ్ల వయసులోనే శామ్యూల్ మరణించాడు. తల్లి ఇసాబెల్ పుట్టింటికి చేరడంతో, మార్గరెట్ అక్కడే పెరిగింది. లండన్‌లోని చర్చి బోర్డింగ్ స్కూల్‌లో, హాలిఫాక్స్ కాలేజీలో ఆమె చదువు సాగింది. ఒకవైపు చదువు కొనసాగిస్తుండ గానే, పదిహేడేళ్ల వయసులోనే చిన్నపిల్లలకు టీచర్‌గా పాఠాలు బోధించేది. తర్వాతి కాలంలో వింబుల్డన్‌లో స్వయంగా ఒక పాఠశాలను నెలకొల్పింది. కాలేజీ చదువు పూర్తయ్యాక వేల్స్‌కు చెందిన ఒక యువకుడితో నిశ్చితార్థం జరిగింది. నిశ్చితార్థం జరిగిన కొద్ది రోజులకే ఆయన ఆకస్మికంగా మ-రణించాడు. మార్గరెట్‌కు ఆ షాక్ నుండి త్వరగా తేరుకో లేకపోయింది. మనశ్శాంతి కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేది. ఆమె అలాంటి పరిస్థితుల్లో ఉన్న కాలంలోనే స్వామీ వివేకానంద అమెరికా నుంచి 1895లో లండన్ చేరుకున్నది. లండన్‌లోని ఒక సంపన్నుని ఇంట ఏర్పాటు చేసిన స్వామీ వివేకానంద వేదాంత ప్రసంగం కార్యక్రమానికి ఒక స్నేహితురాలి ద్వారా మార్గరెట్‌కు ఆహ్వానం అందింది. మార్గరెట్ ఆ కార్యక్రమానికి హాజరైంది. అక్కడక్కడ సంస్కృత శ్లోకాలను ఉటంకిస్తూ సాగిన వివేకానందుని వాక్ప్రవాహానికి ఆమె మంత్ర ముగ్ధురాలైంది. ఇక అప్పటి నుంచి లండన్‌లో వివేకానందుని కార్యక్రమాలన్నింటికీ క్రమం తప్పకుండా హాజరయ్యేది. సేవా దృక్పథమే ఆమెను లండన్ నుంచి కలకత్తాకు రప్పించింది. జీవితం అగమ్యంగా మారిన స్థితిలో తారసపడ్డ గురువు స్వామి వివేకా నంద బోధలకు బోధలే శాంతి మార్గమని నమ్మింది. అన్నీ వదులుకుని ఆయనతో కలసి భారత్‌కు వచ్చేసిందామె. అచిర కాలంలోనే సోదరి నివేదితగా భారతీ యులకు చిరపరిచితు రాలైంది.
వివేకానందుడి పిలుపుతో ఆమె సముద్రమార్గంలో 1898 జనవరి 28న కలకత్తా చేరుకుంది. వివేకా నందుడి గురువైన రామకృష్ణ పరమహంస సాధనలతో గడిపిన దక్షిణేశ్వర ఆలయాన్ని సందర్శించు కుంది. కలకత్తాలో 1898 మార్చి 11న ఏర్పాటైన బహిరంగ కార్యక్రమంలో స్వామి వివేకానంద తొలిసారిగా మార్గరెట్‌ను ప్రజా నీకానికి పరిచయం చేశారు. కొద్ది రోజులకే ఆమె రామకృష్ణ పరమహంస సతీమణి శారదా దేవిని కలుసుకుని ఆశీస్సులు తీసుకుంది. జీవితాంతం బ్రహ్మచర్య దీక్షను అవలంబిస్తానని ప్రతిన బూనడంతో స్వామి వివేకానంద ఆమె పేరును 'సోదరి నివేదిత'గా మార్చారు. నివేదిత అంటే భగవంతునికి సమర్పణ చేయబడినది అని అర్థం. నివేదితగా మారిన తర్వాత వివేకానందునితో కలసి ఆమె విస్తృతంగా భారత దేశమంతటా పర్యటించింది. నిధుల సేకరణ కోసం, ఆధ్యాత్మిక ప్రచారం కోసం అమెరికా కూడా వెళ్లింది. అల్మోరాలో ఉన్న సమయంలో ధ్యానం చేయడంలో శిక్షణ పొందింది. మనసు తన గరిమనాభిని మార్చుకునే ప్రక్రియగా ధ్యాన ప్రక్రియను ఆమె అభివర్ణించింది. భారతదేశం గొప్ప మహిమాన్విత దేశమని పొగుడుతూ పాశ్చాత్య దేశాల్లోని తన మిత్రులకు ఉత్తరాలు రాసేది.
వివేకానంద బోధన గురించి, తనపై వాటి ప్రభావం గురించి తాను రాసిన 'ది మాస్టర్ యాజ్ ఐ సా హిమ్' పుస్తకంలో వివరించింది. ఇతరులపై దయా గుణంతో మెలిగే ఆమె, మంచి అభిరుచిగల కళాకారిణి. సంగీతంలోనూ, చిత్రకళలోనూ ఆమెకు ప్రవేశం ఉండేది. ఉపాధ్యాయురాలిగా పనిచేసిన అనుభవం ఉన్న నివేదిత భారత్‌లోనూ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసింది. ముఖ్యంగా బాలికల విద్యకోసం ఆమె 1898 నవంబరులో కలకత్తా లోని బాగ్‌బజారులో పాఠశాలను ప్రారంభించింది. కనీస విద్యలేని బాలికలకు విద్యను అందించడం లక్ష్యంగా ఆమె పనిచేసింది. ప్రాథమిక విద్య అందించడానికి విశేష కృషి చేసింది. అన్నికులాల మహిళలకు చదువు తప్పనిసరిగా రావాలని ఆమె ఆకాంక్షించింది. బెంగాల్ మహిళలతో, మేధావులతో పరిచయాలను ఏర్పాటు చేసుకుని బాలికల విద్యకోసం ఎంతో శ్రమించింది. విశ్వకవి రవీంద్రనాథ ఠాగూరు, జగదీశ్ చంద్ర బోస్ తదితర ప్రముఖులతో స్నేహసంబంధాలను కొనసాగించింది. 1899 సంవత్సరం మార్చిలో కలకత్తావాసులకు ప్లేగ్ వ్యాధి సోకినప్పుడు తన శిష్యులతో కలిసి వైద్యసేవలు అందించింది. భారత మహిళల ఔన్నత్యం గురించి, ఆచార వ్యవహారాల గురించి న్యూయార్క్ , షికాగో మొదలైన నగరాల్లో ఆమె ప్రసంగించింది.
వివేకానందుని బోధలను యువతరానికి చేరవేసేందుకు అహరహం కృషి చేసింది. కలకత్తాలో ప్లేగు మహమ్మారి వ్యాపించినప్పుడు రోగుల దగ్గరే ఉండి, వారికి సేవలందించింది. భారత జాతీయ, స్వాతంత్ర్యో ద్యమాలకు ఇతోధికంగా తోడ్పాటు నందించింది. విద్యా వ్యాప్తికి, సేవా కార్యక్రమాల అమలుకు విశేషంగా కృషి చేసింది. స్వాతంత్ర్య సమర యోధుడు, ఆధ్యాత్మికవేత్త అరబిందో ఆధ్వర్యంలో వెలువడే 'కర్మయోగి' పత్రికకు సంపాదకు రాలిగా సేవలందించింది. మేధా సంపత్తిలో భారతదేశం అద్వితీ-యమైనదని ప్రపంచానికి చాటింది. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆమె చురుకైన పాత్ర పోషించింది. భారతీయతను పూర్తిగా ఆకలింపు చేసుకున్న ఆమె మహిళావిద్య కోసం ఎంతగానో పాటు పడింది.
1906లో బెంగాల్‌కు వరదలు వచ్చినప్పుడు బాధిత ప్రజలకు ఆమె చేసిన సేవ, అందించిన మానసిక ధైర్యం ఎంతో విలువైనవి. విదేశీయురాలు అయినప్పటికీ భారతీ యతను పుణికిపుచ్చుకుని స్వామి వివేకానందతో అనేక దేశాలు పర్యటించి ప్రసంగించిన ఆమె డార్జిలింగ్‌లో ఉండగా, అనారోగ్యానికి గురైన నివేదిత 1911 అక్టోబర్ 13న తన 43వ ఏట తుదిశ్వాస విడిచింది.
భారత దేశంలో, భారత ప్రజలతో మమేకమై జీవించిన ఆమె స్ఫూర్తి నేటికీ కొనసాగుతూనే ఉంది. పలు చోట్ల ఆమె స్మారకచిహ్నాలు, ఆమె పేరిట ఏర్పాటైన పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులు నేటికీ ఆమె సేవానిరతికి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## నవ కవిత్వం

### తొలి మెట్టు




అమ్మ నేర్పిన భాష
అమ్మలా విలువైన భాష,
మనసుమెచ్చే భాష
భావి బాటకు మూలధనమైనదే
అమ్మ భాష.

మంచి గంధం,మల్లెపూవులా
పరిమళాలు పంచుతూ,
బండరాళ్లకు ప్రాణం పోసిన
శిల్పిలా
మూర్తిమత్వాన్ని
పెంపొందింపచేసేదే
ఉగ్గుపాల భాష.

మమతలు నింపే
విలువలు పెంచే
సాంస్కృతిక వారసత్వజ్యోతైన
మాతృభాషలో,
ప్రతీ పలుకు మాధుర్యం
ఆలోచనలు అమృతం.


సృష్టిలో ఎన్ని ప్రేమలు
లభించినా
అమ్మ ప్రేమను మించలేవు.
బ్రతుకు తెరువుకోసం
ఎన్ని భాషలు నేర్చినా,
మాతృభాషలోని మార్దవం
ఇసుమంతైనా వాటిలో
లభించదు.
అందుకే...
వ్యక్తి వికాసానికి
అమ్మ భాష తొలిమెట్టని
గుర్తెరిగి,
మాట నేర్పిన భాషను
అందరూ మెచ్చేట్టుగా
పలుకుదాం.
మాతృభాషలోని తియ్యదనం
ఆస్వాదిద్దాం మనసారా...

**వేమూరి శ్రీనివాస్,**
**9912128967**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**
ఈ ఆదివారం అనుబంధంలో విజయనగరంలో దసరా తరువతి మంగళవారం జరిగే సిరిమానోత్సవంపై సవివరణ పూర్వక కథనం అందించిన రచయితకు, సూర్య యాజమాన్యానికి ధన్యవాదాలు సందర్భానుసారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసాలు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మరచిపోయి బావదారిద్రంలో ఉన్న వారికి ఉపయోగపడుతుందని నా మనవి.
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**ఘుమఘుమలు అదురుతున్నాయి**
వారం వారం భాగ్యలక్ష్మి వివిధ రకాలైన వెరైటీ వంటలు రాస్తూ, ఆరో పేజీని ఘుమఘుమలాడిస్తున్నారు. ఆరోగ్యం, ఆనందం సమ్మిళితంగా ఆమె చేస్తున్న ప్రయోగాలకు ధన్యవాదాలు. ఆమె నుంచి మరిన్ని కొత్త వంటల రుచులను కోరుకుంటున్నాం. స్వీట్లు, స్నేక్స్ తయారీలోనూ కొత్త కొత్త రుచులను పరిచయం చేయాలను ఆశిస్తున్నాం.
**– వారాంతపు రజనీ, వరంగల్**




**సినిమా రివ్యూలు బాగున్నాయ్**
వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరిస్తున్న విశ్లేషకులకు ధన్యావాదాలు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవుతున్న సినిమాలపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.
**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**
**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

**కథలు బాగున్నాయి**
వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. అలాగే రంకు ధారావాహిక మెచ్చుకోలుగా ఉంది. రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచనలు అందిస్తున్న మీకు ధన్యవాదాలు
**– జి. సర్వేశ్వరరావు, తెనాలి**

### దుఃఖం



మిమ్మల్ని స్నేహించే వారు
వారి జీవనంలోకి తిరిగి
వెళ్లిపోతూ
మీ కఠినమైన దుఖంతో
మిమ్మల్ని నిర్దయగా వదిలేస్తారు..
వారి ఓదార్పు మాటలు చాలా
కాలం నిలబడవు..!

ఒంటరితనం లోతుల సాక్షిగా
మీలో ఇంకిన సముద్రాలను
వదిలివేయడానికి
మీలోని ఉద్వేగం సరిపోదు..
అయినా అన్నివైపులా పదునైన
దుఃఖాన్ని
మీకై మీరు వదలడానికి
సంకల్పించాలి..!


మీరు పడుకున్న మంచం మీద
బొట్లు బొట్లుగా రాల్చినకన్నీటి
దిండును
అల్మారాలో పెట్టి తాళం వేసి
అక్కడ మసకబారిన గది గోడలపై
పేరుకు పోయిన జ్ఞాపకాల్ని
ఓదార్చండి..!


అకస్మాత్తుగా ఒక రోజు
మీ లోగిలిలో మిగిలిపోయిన
మరిన్ని భావాలనుమీరు
కనుగొంటారు
అప్పుడు స్పష్టంగా కనిపిస్తుంది
చాలా కాలం తర్వాత తిరిగి
వచ్చిన కాంతిపుంజం..!

అసంపూర్ణమైన దుఃఖానికి
చరమగీతం పాడి
మీరు మీ మది గదిలోకి వస్తారు
మీరు వాయిదా వేసిన చాలా
పనులను
మీరు గుర్తుకు తెచ్చుకున్నప్పుడు
చాలా ప్రయాణాలు మీలోకదలికకి
సిద్ధమయిపోతాయి...!

మీరు కష్టాల నుండి బయటకు
వచ్చి
చాలా కాలం తర్వాత చిన్నగా
నవ్వినప్పుడు
మీ నవ్వుతో దీర్ఘంగా
అణచివేయబడ్డదంతా
ఆనంద భాష్పమైబయటకు
రావాలి..!
గూడును వదిలి గొంగలి పురుగు
సీతాకోకచిలుకైపోవాలి..!!


**డా. వాసాల వరప్రసాద్,**
**9490189847**






# సూర్య బుడత



బాలల కథ

## గంగి గోవు పాలు

" దీపావళి టపాకాయలు ఎటువంటివి కావాలో నేనే తీసుకొంటాను నాన్నా. " అన్నాడు ప్రణవ్.

కొడుకు మాటలు విన్న నవీన్ ఆశ్చర్య పడ్డాడు. 'ఇంత వరకు తాను ఏమి చెప్పినా మరో మాట్లాడకుండా తీసుకొనే వాడు ఇప్పుడు వాడే తీసుకొంటాడట... తొమ్మిదవ తరగతి చదువు



తున్నాడుగా, పెద్దవాడయ్యాడు.' అని మనసులో అనుకొన్నాడు.

ఆ సాయంత్రం కొడుకును తీసుకొని టపాకాయల అంగడికి వెళ్ళాడు నవీన్.



అంగడి యజమాని నవీన్ దగ్గరకు వచ్చి" సార్ ధర తక్కువలో మంచి క్వాలిటీ ఉన్నవి చూపించమంటారా " అంటూ చైనా టపాకాయలు వారిముందుంచి "మీరు వీటిలో మీకు కావలసింది తీసుకోండి. ఈలోగా నేను ఇంకొక కస్టమర్ ను చూసొస్తాను "అంటూ మరోప్రక్క వెళ్ళాడు

"నాన్నా , గంగి గోవు పాలు గరిటడైనను చాలు అంటూ మా మేష్టారు చెప్పారు"


" ఎందుకు చెప్పారు." అడిగాడు నవీన్


"మన దేశంలోని శివకాశిలో తయారయ్యే టపాకాయలు ప్రమాదం తక్కువ రసాయన పదార్థములతో మేలురకమైన టపాకాయలు. అంతేకాదు వాటిని నమ్ముకొని ఎన్నో కుటుంబాలు కష్టపడుతున్నాయంట. శివకాశి టపాకాయలు గంగిగోవు పాలలాంటిది . చైనా టపాసులు ప్రమాదకరమైన చవుకబారు రసాయనాలతో టపాకాయలు తయారు చేస్తారంట. పోయిన దీపావళికి మీరు ఈ విదేశీ టపాకాయలు కొన్నారు నాన్నా మన భారతదేశంలో తయారయినవి మనం కొనకుంటే ఎవరుకొంటారు నాన్నా" అన్నాడు ప్రణవ్.


కొడుకు భుజంపై చేయినవేసి మెకొంటున్నట్టుగా మృదువుగా నొక్కుతూ "మీ మాష్టారు చెప్పింది నిజం.ఇవి అక్కరలేదు .మన బారత దేశంలో తయారయిన వాటినే కొందాము "అన్నాడు నవీన్


(అయిపోయింది )

**ఓట్ర ప్రకాష్ రావు 09787446026**



# ప్రళయం, పరలోకం 1వ పాఠం



శాపగ్రస్తుడైన సైతాన్ బారి నుండి అల్లాహ్ శరణు వేడుతున్నాను. అనంత కరుణామయుడు, అపార కృపాశీరుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు దైవ సందేశం చేరవేస్తున్న సందర్భంలో ప్రళయం వస్తుందని, పరలోకం ఏర్పడుతుందని చెప్పేవారు. ఆ విషయాల పట్ల ఆనాటి ప్రజలు: ఏమిటి ఈయన ఏదో ప్రళయమని, పరలోకమని చెబుతున్నాడు ఏంటి ఈ విషయాలు అని వారు రకరకాలుగా చెప్పుకున్నారు వారు చెప్పుకుంటున్న విషయాలను అల్లాహ్ నకలు చేస్తూ ఇలా అంటున్నాడు:

ఏ విషయాన్ని గురించి వీరు అడుగుతున్నారు? ఆ మహా వార్తను గురించేనా? దానిని గురించి వారు రకరకాలుగా చెప్పుకుంటున్నారు. కాదు (వారు అనుకునేది) ఎంత మాత్రం కాదు. త్వరలోనే వారికి తెలిసిపోతుంది. అవును అది ఎంత మాత్రం నిజం కాదు అదేమిటో త్వరలోనే వారికి తెలిసిపోతుంది.

మేము భూమిని పాన్పుగా చేశాముబీ అందులో పర్వతాలను మేకులుగా పోతాము. మిమ్మల్ని (స్త్రీపురుషుల) జంటలుగా సృష్టించాము

అంటే మా ప్రవక్త ప్రళయం వస్తుందని పరలోకం ఏర్పడుతుందని అంటే మీకు ఆశ్చర్యం కలుగుతుందా అవునో కాదో అనే సంశయం మీకు అవసరం లేదు అంటూ ఇలా ప్రశ్నిస్తున్నాడు?

మేము భూమిని పాన్పుగా చేశాము. అందులో పర్వతాలను మేకులుగా పాతాము. మిమ్మల్ని( స్త్రీ పురుషుల) జంటలుగా సృష్టించాము. మీకు నిద్ర ద్వారా సుఖం కలుగజేశాము. రేయిని తెరగా, పగటిని ఉపాధి సమయంగా చేశాము. మీ పైన దృఢమైన ఏడు ఆకాశాలను నిర్మించాము. దేదీప్యమానంగా వెలిగే వెచ్చని దీపాన్ని సృష్టించాము. ధాన్యం కూరగాయలు పండేందుకు, దట్టమైన తోటలు పెరిగేందుకు, మేఘాల నుండి ధారపాతంగా వర్షాన్ని కురిపిస్తున్నాము ఇదంతా వాస్తవం కాదా?

**(దివ్య ఖుర్ఆన్: 78:1-16)**

వివరణ ప్రళయం రావడం, పరలోకం ఏర్పడడం గురించి సంశయం కలుగుతుంది కదా కానీ నేను భూమిని పరిచాను మిమ్మల్ని తీసుకొని భూమి దొర్లి పోకుండా ఉండేందుకు పర్వతాలను గూటములుగా నాటాడు. ఏ ప్రాంతంలోనైనా పురుషులే పురుషులు ఉన్నట్టుగా మరి ఏప్రాంతంలో నైనా స్త్రీలు మాత్రమే ఉన్నట్టుగా ఎక్కడైనా ఉందా లేదు అందుకే స్త్రీ పురుషుల జంటలను సృష్టించానని అల్లాహ్ అంటున్నాడు. మనిషికి నిద్ర లేకపోతే పిచ్చివాడు అయిపోయాడు ఆయన నిద్ర కలుగజేశాడు సుఖంగా నిద్రపోవడానికి రాత్రిని తెరగా జేశాడు అంటే ఉపాధి సంపాదించుకోవడానికి పగలు చేశాడు ఒకటి కాదు రెండు కాదు వీడు ఆకాశాలను నిర్మించాలని చెబుతున్నాడు అంటే మన పరిశోధకులు ఇంకా ఆరు ఆకాశాలను గురించి పరిశోధించవలసి ఉంది ధాన్యం కూరగాయలు పండడానికి దట్టమైన తోటలు పెరిగేందుకు వర్షాన్ని కురిపిస్తున్నారని అంటున్నాడు మనిషి ఎన్ని చేసినా వర్షాన్ని కురిపించలేడు అతడు ఆశక్తుడు ఈ విషయాలన్నీ మానవులకు కనువిప్పు కలిగించే విషయాలు మనమందరం ఈ విషయాల గురించి ఆలోచిస్తూ సృష్టికర్త వైపు మరలి ఆయననారాధిస్తూ ప్రపంచం నుండి వెళ్లిపోతే పరలోకంలో సుఖం లభిస్తుంది అల్లాహ్ మనందరికీ అలాంటి భాగ్యం కలిగించు గాక షుక్రియ ధన్యవాదాలు

## 2 పాఠం

ఆకాశం నుండి మీ కోసం నీళ్లను కురిపించేవాడు అల్లాయే. ఆ నీటిని మీరు తనివి తీరా తాగుతారు .ఆ నీటి వల్ల మీ పశువులకు కూడా మేత మొలుస్తుంది. ఆయన ఆ నీటి ద్వారా పొలాలను పండిస్తాడు. జైతును, ఖర్జూరం, ద్రాక్ష, ఇంకా రకరకాల ఇతర పండ్లను పండిస్తాడు. ఆలోచించే వారికి ఇందులో గొప్ప నిదర్శనం ఉంది

ఆయన మీ మేలు కోసం రాత్రి నీ పగలునూ, సూర్యుణ్ణి, చంద్రుణ్ణి మీకు వశపరిచాడు. నక్షత్రాలు కూడా ఆయన ఆజ్ఞ వల్లనే మీకు వశమై ఉన్నాయి. బుద్ధిని ఉపయోగించే వారి కొరకు ఇందులో చాలా సూచనలు ఉన్నాయి. ఆయన మీకోసం భూమిలో సృష్టించిన అనేక రంగురంగుల వస్తువులలో కూడా గుణపాఠం నేర్చుకునే వారికి నిశ్చయంగా సూచన ఉంది.

సముద్రాన్ని మీ సేవ కోసం వినియోగించిన వాడు ఆయనే. దాని నుండి మీరు తాజా మాంసాన్ని తీసుకొని తినేటందుకు. మీరు ధరించే ఆభరణాలను దాని నుండి వెలికి తీసుకునేటందుకు. సముద్రం రొమ్మును చీలుస్తూ ఓడ పయనించడాన్ని మీరు చూస్తారు. ఇదంతా ఎందుకంటే మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించాలని. ఆయనకు కృతజ్ఞతలు కావాలని.

**(దివ్య ఖుర్ఆన్:16:11-14)**

## 15 వ ప్రవక్త మూసా అలైహిస్సలాం 2వ భాగం

గడువు పూర్తిచేసిన మూసా, తన కుటుంబ సభ్యులను తీసుకొని ప్రయాణమైపోతుండగా తూర్ పర్వతం ఉన్న దిక్కున ఒక మంట కనిపించింది. అతను తన ఇంటి వారితో ఇలా అన్నాడు: ఆగండి నేను ఒక మంటను చూశాను. బహుశా నేను అక్కడి నుంచి ఏదైనా సమాచారాన్నైనా తీసుకొస్తాను లేదా ఆ మంట నుండి నిప్పురవ్వనైనా పట్టుకొని వస్తాను, దానితో మీరు చలి కాచుకుందురు గాని.

అక్కడకు చేరినప్పుడు లోయ కుడిగట్టుపై ఉన్న శుభవంతమైన స్థలంలోని చెట్టు నుండి ఒక పిలుపు వినవచ్చింది, మూసా! నేను అల్లాహ్ ను సకల లోకాలకు ప్రభువును తర్వాత నీ కర్రను విసురు అని ఆజ్ఞాపించబడింది. ఆ కర్ర పాము మాదిరిగా కదలడం చూడగానే మూసా వెనక్కి తిరిగి పరిగెత్తాడు-తిరిగి కూడా చూడలేదు. (ఇలా సెలవియ్యబడింది) మూసా! తిరిగి రా, భయపడకు, నీవు సురక్షితంగానే ఉన్నావు. ,నీ చేతిని ఛాతి చొక్కాలోనికి పైకి దూర్చు, నీకు ఏ విధమైన నొప్పి కలిగించకుండానే అది ప్రకాశిస్తూ బయటికి వస్తుంది. భయం నుండి కాపాడుకోవడానికి నీ భుజాన్ని పక్కకు అదుముకో. ఇవి స్పష్టమైన రెండు సూచనలు, మీ ప్రభువు తరపునుండి, ఫిర్ఔన్, అతడి దర్బారీల ముందు ఉంచడానికి. వారు పరమ అవిధేయులు. మూసా ఇలా మనవి చేసుకున్నాడు: నా ప్రభూ నేను వారి ఒక మని కుడిగట్టుపై ఉన్న ఒక శుభవంతమైన స్థలంలోని ఒక చెట్టు నుండి ఒక పిలుపు వినవచ్చింది, మూసా! నేను అల్లాహ్ ను సకల లోకాలకు ప్రభువును తర్వాత నీ కర్రను విసురు అని ఆజ్ఞాపించబడింది. ఆ కర్ర పాము మాదిరిగా కదలడం చూడగానే మూసా వెనక్కి తిరిగి పరిగెత్తాడు-తిరిగి కూడా చూడలేదు. (ఇలా సెలవియ్యబడింది) మూసా! తిరిగి రా, భయపడకు, నీవు సురక్షితంగానే ఉన్నావు. ,నీ చేతిని ఛాతి చొక్కాలోనికి పైకి దూర్చు, నీకు ఏ విధమైన నొప్పి కలిగించకుండానే అది ప్రకాశిస్తూ బయటికి వస్తుంది. భయం నుండి కాపాడుకోవడానికి నీ భుజాన్ని పక్కకు అదుముకో. ఇవి స్పష్టమైన రెండు సూచనలు, మీ ప్రభువు తరపునుండి, ఫిర్ఔన్, అతడి దర్బారీల ముందు ఉంచడానికి. వారు పరమ అవిధేయులు. మూసా ఇలా మనవి చేసుకున్నాడు: నా ప్రభూ నేను వారి ఒక మనిషిని హత్య చేశాను. వారు నన్ను హత్య చేస్తారేమో అని భయపడుతున్నాను. నా సోదరుడు నాకంటే మంచి వాగ్దాటి కలవాడు నన్ను సమర్థించడానికి నాతో పంపు. వారు అసత్య వాదిగా తిరస్కరిస్తారేమో అని భయపడుతున్నాను. ఇలా సెలవిచ్చాడు, మేము నీ సోదరుని ద్వారా నీ చేతులకు బలాన్ని సమకూరుస్తాము. మేము మీ ఉభయులకు ఒక విశేష శక్తిని ప్రసాదిస్తాను. కాబట్టి వారు మీకు ఏమాత్రం హాని చేయలేరు.

ప్రవక్త పదవిలో భాగం మొత్తం ప్రవక్తలలో ఒక్క మూసా సోదరుడైన హారున్ అలై గారికే దక్కింది. ఎందుకంటే మూసా అలై గారికి మాట పెగలేది కాదు అందుకే స్పష్టంగా మాట్లాడడానికి ఆయన సోదరుడైన హారున్ అలైగారికి కూడా ప్రవక్త పదవి ఇచ్చి వారిద్దరిని క్రూరుడైన ఫిర్ఔన్ రాజువద్దకు వెళ్లి తన గురించి సందేశం ఇవ్వవలసిందిగా అల్లాహ్ ఆదేశించాడు.

### మూసా అలై హారూన్ అలైలు రాజ దర్బారులో

అల్లాహ్ అన్నాడు: మీరు ఉభయలు నా సూచనలను తీసుకుని వెళ్ళండి. మేము మీతో పాటు అంతా వింటూ ఉంటాము.ఫిర్ఔన్ వద్దకు వెళ్లి అతనితో ఇలా అనండి - నీవు ఇస్రాయీలు సంతతి వారిని మాతో పంపు. ఇందుకే సకల లోకాల ప్రభు మమ్మల్ని నీ వద్దకు పంపాడు.

"మేము నిన్ను బాల్యంలో మా ఇంట్లో పెంచలేదా? నీవు నీ వయస్సులోని ఎన్నో సంవత్సరాల కాలం మా వద్ద గడిపావు. దాని తర్వాత చేసిందేదో చేశావు. నీవు చాలా కృతఘ్నుడవు."అన్నాడు ఫిర్ఔన్. మూసాఅలై అన్నారు: అప్పుడు నేను ఆ పనిని పొరపాటు వల్ల చేశాను. తర్వాత నేను మీకు భయపడి పారిపోయాను. ఆ తర్వాత నా ప్రభువు నాకు వివేకాన్ని, జ్ఞానాన్ని ప్రసాదించాడు, సందేశహరులలో చేర్చుకున్నాడు, పోతే ఇక నీవు నాకు ఉపకారం చేసి ఎత్తి పొడుస్తున్న విషయం, దాని యదార్ధం ఏమిటంటే, నీవు %శ్రీ%ఇస్రాయీలు సంతతి వారిని బానిసలుగా చేసుకున్నావు.

ఫిర్ఔన్ అన్నాడు: ఈ సకల లోకాల ప్రభువు ఏమిటి? దానికి మూసా అన్నాడు, ఆకాశాలకూ, భూమికీ ప్రభువు. భూమి ఆకాశాల మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు. నీవు (దేవుణ్ణి) నమ్మే వాడివే అయితే అని జవాబు చెప్పాడు. ఫిర్ఔన్ తన చుట్టూ ఉన్న వారితో: "వింటున్నారా?" అని అన్నాడు. మూసా అలై అన్నాడు, ఆయనే మీ ప్రభువు కూడా. పూర్వం గతించిన మీ తాత ముత్తాతల ప్రభువు కూడా. ఫిర్ ఔన్ అక్కడి వారితో ఇలా అన్నాడు, మీ వద్దకు పంపబడిన మీ దైవ ప్రవక్త గారు పూర్తిగా పిచ్చివారుగా కనిపిస్తున్నారు. తూర్పుకు పడమరకు వాటి మధ్య ఉన్న సర్వానికి ప్రభువు. మీరు వివేకం గల వారే అయితే అన్నాడు. నీవు నన్ను కాదని మరెవరినైనా ఆరాధ్యుడుగా చేసుకుంటే నిన్ను కూడా జైల్లో పడి మగ్గిపోతున్న వాళ్ళల్లో చేరుస్తాను. మూసా ఇలా అన్నాడు, నేను మీ ముందుకు ఒక స్పష్టమైన విషయాన్ని తీసుకువచ్చిన తర్వాత కూడానా. అయితే సరే మంచిది తీసుకురా నువ్వు సత్యవాదివే అయితే అని అన్నాడు. మూసా తన చేతి కర్రను విసిరాడు. వెంటనే స్పష్టంగా అదొక పెద్ద పామై పోయింది. తర్వాత తన చేతిని చంక నుండిలాగాడు. అది చూపరులను ముందు మెరిసిపోసాగింది.

ఫిర్ఔన్ తన చుట్టూ ఉన్న సర్దార్లతో ఇలా అన్నాడు: ఈ వ్యక్తి నిజంగానే చేయి తిరిగిన మంత్రగాడు తన మంత్ర బలం ద్వారా మిమ్మల్ని మీ దేశం నుండి తరిమివేయాలని చూస్తున్నాడు. ఇప్పుడు చెప్పండి మీ ఆజ్ఞ ఏమిటోబీ వారు ఇలా అన్నారు: అతనినీ అతని సోదరునణ్ణీ ఆపిఉంచండి. పట్టణాలలోకి వార్తాహరులను పంపండి. నేర్పరులైన మంత్రగాళ్లను మీ వద్దకు తీసుకు రమ్మనండి. ఆ విధంగా ఒకనాడు నిర్ణీత సమయానికి మంత్రగాళ్లు సమావేశపరచబడ్డారు. ప్రజలకు ఇలా చెప్పబడింది, మీరు సభకు వస్తున్నారా మంత్రగాళ్లు గెలిస్తే బహుశా మనం వారి ధర్మాన్నే అనుసరించవచ్చు. మంత్ర గాళ్ళు రంగంలోకి దిగినప్పుడు ఫిరౌన్తో ఇలా అన్నారు, "మేము గెలిస్తే మాకు బహుమానం దొరుకుతుంది కదా?" అతడు అవును అప్పుడు మీరు నా సన్నిహితులలో చేరిపోతారు అని అన్నాడు. అప్పుడు మూసా విసరండి మీరు విసరదల్చుకున్న దానిని అని అన్నాడు. వారు వెంటనే తమ తాళ్ళను చేతికర్ర లను విసిరి, ఫిర్ఔన్ ఔన్నత్యం సాక్షిగా! మేమే విజయం సాధిస్తాము అని అన్నారు. తర్వాత మూసా తన చేతి కర్రను విసిరినప్పుడు అది అకస్మాత్తుగా వారి బూటకపు మహిమలను కబళించ సాగింది. అప్పుడు మాంత్రికులందరూ అమాంతంగా సజ్దాలో అంటే సాష్టాంగ పడిపోయి ఇలా అన్నారు: విశ్వసించాము మేము సకల లోకాల ప్రభువును-మూసా, హారూన్ల ప్రభువును. ఫిర్ఔన్ ఇలా అన్నాడు, నేను మీకు అనుమతి ఇవ్వకముందే మీరు మూసా మాటను విశ్వసించారా?

నిస్సందేహంగా ఇతడు మీకు గురువు. మీకు మంత్రవిద్య నేర్పాడు.సరే మంచిది, ఇప్పుడే మీరు తెలుసుకుంటారు. నేను మీ చేతులను, కాళ్లను అభిముఖ దిశలలో నరికిస్తాను. మీ అందరినీ శిలువ పైకి ఎక్కిస్తాను. దానికి వారు ఇలా పలికారు, "ఏమీ పర్వాలేదు మేము మా ప్రభువు సాన్నిధ్యానికి చేరుకుంటాము. మా ప్రభువు మా పాపాలను క్షమిస్తాడని మేము ఆశిస్తున్నాము, ఎందుకంటే అందరికంటే ముందుగా మేమే విశ్వసించాము."

**మహమ్మద్ అబ్దుల్ రషీద్**
**రచయిత అనువాదకుడు కవి**
**9848516163**

**3 భాగం వచ్చేవారం**

## ఆమె

చాన్నాళ్లకి ఆమె ను మళ్లీ చూడబోతున్నానన్న ఊహే కాలు నిలవనివ్వడం లేదు. మనసునీ నిలవనివ్వడం లేదు.అంతా గమనిస్తున్న శ్రీమతి కూడా ' ఓ యబ్బో.విడ్డూరం ' అని ఆటపట్టిస్తుంది.శ్రీమతి కి తెలుసు కదా ఆమె తో నా అనుబంధం.అంతా చెప్పేశాను కదా.అయితే అందుకు కాదు ఆ ఆటపట్టింపు.' అంత వీడలేని బంధమైతే, ఇన్నాళ్లూ మాటవం-సకైనా తనని తలుచుకో లేదేమని.

నిజమే.శ్రీమతి అలా అనిందని కాదు గానీ అందులో నిజం నూటికి నూరు పాళ్ళు.నేనేనా ఇలా మారిపోయానన్న ఆశ్చర్యం. ఒకప్పుడు ఆ నులివెచ్చని ఒడి లో కుక్కపిల్ల లా ఒదిగిపోయే వాడిని.జన్మంతా ఆ వెచ్చదనం లో గడిపే యాలని,అసలు ఎలాంటి పరిస్థితి లోనూ వదిలి వెళ్లకూడదని అనుకొనే వాణ్ణి.ఆమె లేకుండా బతుకు ని ఊహించేవాడినే కాదు.అలాంటిది ఇలా పెళ్లయ్యాకనో,లేదా ఇంకొంచెం ముందుగానే నో ఆ చిటికెన వేలు వదిలేశాను.ఇన్ని దశాబ్దాల్లో తనను తలచింది లేదు.

మొదట్లో ఎంత పలవరించే వాడిని.ఆమె సహచర్యం లో గడిపిన ప్రతీ క్షణాన్నీ నెమరు వేసుకునే వాణ్ణి.నన్ను మనసారా ప్రేమించడమే కాదు నన్ను నన్నుగా తీర్చిదిద్దింది.ఆమె తో నాకు ఎలాంటి దాపరికాలు లేవు.ఆ అవసరం కూడా పడలేదు.నేను చేసిన ప్రతీ పని ఆమె కు ఎరుకే.ఎన్ని వేషాలేసినా ఆమె ముందు బుద్ధి మంతుడు అయిపోయే వాణ్ణి. ఆకలి దప్పులు గుర్తుకు వచ్చేవి కావు.ఆమెని ఇంప్రెస్ చేద్దామని కాదు గానీ ఒక్కోసారి రాత్రీ పగలూ తెలియకుండా పని




చేసేవాడిని.అయినా కష్టమనిపించేది కాదు.తను గర్వంగా చూసినట్టు అనిపించి ఇష్టమనిపించేది.ఎంతో సున్నిత హృదయం.ఎదుటి మనిషి కష్టానికి మౌనంగా కన్నీరు పెట్టుకునేది.ఆ కన్నీరు తుడవడం కన్నా నాకేదీ గొప్ప అనిపించేది కాదు.అందుకనే తెలియకుండానే కర్తవ్యంగా భావించి లీనమై పోయేవాడిని. అలసి పడుకున్నప్పుడు నిశ్శబ్దం గా చేరి నా తల నిమురుతూన్నట్టు తెలిసి మరింత ముడుచుకొని నిద్దరోయే వాణ్ణి.

నేనేనా తనని మరచి పోయి, విడిచి వెళ్లి ఇన్నాళ్లూ తలవనైనా తలవంది!ఇంత ప్రేమ రాహిత్యమా?

### ఈ వారం తలంపు

*  **  **

ఆమె ను చూశాను.దశాబ్దాల తర్వాత.. ఉద్విగ్నంగా.

అలానే ఉంది.పండు ముత్తయిదువలా.నిండు నూరేళ్ల పండుగ నాడు.ఆమె ఎవరో కాదు.

ఆ అంటే ఆంధ్ర.

మె అంటే మెడికల్ కాలేజీ.

నన్ను తొమ్మిదేళ్లు మోసి పెంచిన మరో అమ్మ.

గంపెడు మంది పిల్లల్ని ఏటేటా తీర్చిదిద్దుతూ కొంచెం కూడా విశ్రమించని అమ్మ.

-సమాప్తం-

**(ఈ నెల 27,28,29 తారీఖుల్లో వందేళ్ల పుట్టిన రోజు పండగ జరుపుకుంటున్న ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థిగా..)**

**- డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,**
**చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్**
**94408 36931.**

# పోషకాహార భద్రత, వ్యవసాయరంగాలపై విపత్తుల ప్రభావం

ప్రకృతి విపత్తులు, మానవ ప్రమేయ ప్రమాదాలు గత కొన్నేళ్లుగా క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. భూతాప ప్రకోపాలు, వైరస్ విపత్తులు, మానవ ప్రమేయ విస్ఫోటనాలు, పర్యవరణ ప్రతికూల మార్పులు, అకాలవర్ష వడగళ్లు, వరదలు, వడగాలులు, కరువుకాటకాలు లాంటివి ప్రపంచ మానవాళిని అతలాకుతలం చేస్తూనే ఉన్నాయి, ముందు ముందు మన వెంట పడుతూనే ఉంటాయి. 1970ల్లో ఏడాదికి 100 చోప్పున నమోదైన విపత్తులు గత రెండు దశాబ్దాల్లో ప్రతి ఏట 400 విపత్తుల వరకు విరుచుకుపడడం గమనించారు.

## విపత్తుల ప్రతికూల ప్రభావాలు:

ఐరాస అనుబంధ సంస్థ 'ఆహార వ్యవసాయ సంస్థ లేదా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఎఫ్ఏఓ' తాజాగా విడుదల చేసిన 'వ్యవసాయం, ఆహార భద్రతపై విపత్తుల ప్రభావం (ది ఇంపాక్ట్ ఆఫ్ డిజాస్టర్ ఆన్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ సెక్యూరిటీ)' నివేదికలో పలు ఆసక్తికర, భయానక అంశాలను బహిర్గత పరిచింది. ప్రకృతి విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులతోప్రపంచవ్యాప్త వ్యవసాయం, ఆహార భద్రత, జీవనోపాధి రంగాలు తీవ్రంగా ప్రభావితం అయ్యాయని తెలుస్తున్నది. సుస్థిర వ్యవసాయం, అన్ని వర్గాల అభివృద్ధి దిశగా విపత్తులను తట్టుకునే అంశాల పట్ల అవగాహన, రాకుండా జాగ్రత్త పడడం లాంటి సూచనలు చేసేందుకు ఈ నివేదిక ఉపయుక్తంగా ఉ ంటుందని వివరించబడింది. విపత్తుల నియంత్రణలో ప్రభుత్వ సంస్థలతో పాటు పౌర సమాజం కూడా సమాన భాగస్వామ్యం తీసుకోవాలని మరువకూడదు.

## విపత్తుల విధ్వంసంతో మానవాళి అతలాకుతలం:

సమాజంపై ఊహించని, ఆకస్మిక ప్రమాదకర విధ్వంసాలను విపత్తులుగా పేర్కొనవచ్చు. విపత్తులతో మానవ జాతి, వస్తు సమూహాలు, ఆర్థికం, పర్యావరణ విధ్వంసం లాంటివి జరగవచ్చు. విపత్తులతో జలావరణం, పర్యావరణం, శిలావరణం, వాతావరణం, జీవావరణాలపై ప్రతికూల ప్రభావాలు పడతాయని మన గత అనుభవాలు వివరిస్తున్నాయి. విపత్తుల తీవ్రతను బట్టి విశ్వ మానవాళిపై తీవ్ర ప్రభావం పడుతుంది. అతివృష్టి, అనావృష్టి, వరదలు, నీటి ఎద్దడి, తీవ్ర వడగాలులు, కరువులు, ప్రతికూల వాతావరణ మార్పులు లాంటివి వ్యవసాయ/మత్స్య/పాడి ఉత్పత్తుల పైననే కాకుండా జీవనోపాధి, పోషకాహార లభ్యత, ఆహార లభ్యత, ఉద్యోగ ఉపాధులు, అసంఘటిత



వర్గాల ఆదాయాల్లో కోతలు, వలసల వరదలు లాంటి అంశాలపై కూడా ప్రభావాన్ని చూపుతాయి. తీవ్రమైన వడగాలులతో ఆహార ధాన్యాల ఉ త్పత్తులు 1964 - 1990 మధ్య 2.2 శాతం తగ్గితే, 1991 - 2015 మధ్య 7.3 శాతం వరకు ఉత్పత్తుల దిగుబడులు పడిపోవడం విచారకరం.

## విపత్తులు విశ్వవ్యాప్తం:

విపత్తు ప్రమాదాల కారణంగా వాతావరణ మార్పులు, పేదరికం, అసమానతలు, జనాభా పెరుగుదల, ప్రజారోగ్యం లాంటివి ప్రభావితం అవుతాయి. తీవ్ర వడగాలులతో నీటి లభ్యత, పశువుల మరణాలు, పాల ఉత్పత్తులు తగ్గడం, జంతు సంతానోత్పత్తి ప్రభావితం కావడం కూడా గ్రామీణ వర్గాల జీవనోపాధులను మింగేస్తున్నది. తక్కువ వర్షపాతం, భూగర్భ నీటి కొరత, నీటి ఒత్తిడి, నేల నీటి కొరత లాంటివి కూడా సాగుబడి రైతులపై కొరడా జులుపుతున్నాయి. 2022లో పాకిస్థాన్ ఎదుర్కొన్న అతివృష్టితో 4 బిలియన్ డాలర్ల వ్యవసాయ ఉ త్పత్తుల నష్టం, అమెరికాలో 21.4 బిలియన్ డాలర్ల పంట నష్టం నమోదు కావడం చూసాం. 2007 - 2023 మధ్య జరిగిన 88 విపత్తులతో 23 శాతం వరకు పంట నష్టాలు నమోదు కావడం గుర్తించారు. విపత్తుల్లో కరువు వల్ల 65 శాతం నష్టం గమనించగా, వరదలు/తుఫాన్లు/వాల్కనోల కారణంగా 20 శాతం పంట నష్టం జరిగింది. గత 31 ఏండ్లుగా జరిగిన అనేక ప్రమాదకర విపత్తులతో ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి సగటున 123 బిలియన్ల చోప్పున మొత్తంగా 3.8 ట్రిలియన్ల నష్టం (5 శాతం ప్రపంచ వ్యవసాయ జిడిపీ) వాటిల్లడం జరిగింది. గత మూడు దశాబ్దాలు విపత్తులతో కర్షక లోకం సాలీనా 69 మిలియన్ టన్నుల ధాన్యం, 40 మిలియన్ టన్నుల పండ్లు/కూరగాయలు, 16 మిలియన్ టన్నుల మాంసం/పాడి ఉత్పత్తులు/గుడ్లు నష్టపోవడం గమనించారు. విపత్తుల ధాటికి ఆసియా దేశాలు 45 శాతం, ఆఫ్రికా/యూరోప్/యూస్ ప్రాంతాలు 45 శాతం విపత్తు కారణ ఆర్థిక నష్టాలను చవిచూశాయి. శీతల మంచు ప్రాంతాల్లో విపత్తు నష్టాలు కనిష్టంగా నమోదు అయ్యాయి. గత 31 ఏండ్లుగా విపత్తులతో ప్రపంచ జనాభాలో సగటున ఒక్కొక్కరు రోజుకు 147 కిలో కాలరీల పోషకాహారానికి దూరం అవుతున్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా విపత్తు ప్రమాదాల మూలంగా 31 శాతం ఆసియా/యూఎస్, 24 శాతం యూరోప్, 11 శాతం ఆఫ్రికా, 3 శాతం సముద్ర మంచు ప్రాంతాలు పోషకాహార నష్టాలకు గురి అయ్యారు.

## విపత్తు నిర్వహణ మార్గాలు:

విపత్తుల ముందస్తు అంచనా, నష్టాలను తగ్గించే పరిజ్ఞానాలు, ప్రమాదాల నుంచి ప్రాణ నష్ట నివారణ లాంటి అంశాల్లో మానవాళి కనీస అవగాహన కలిగి ఉండాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం విపత్తు నష్ట నివారణ పాలసీలు/పథకాల పట్ల అవగాహనతో పాటు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకునే విశ్వాసాలను కలిగించే వ్యవస్థలు నెలకొల్పాలి. కరోనా విపత్తు, విష జ్వరాలు, యుద్ధాలు/సంఘర్షణలు ప్రపంచ మానవాళికి ఎన్నో పాఠాలను/గుణపాఠాలను నేర్పాయి. విపత్తు నిర్వహణ వ్యవస్థలకు అవసర నిధుల కేటాయింపు, పౌరులకు విపత్తు నిర్వహణలో శిక్షణలు నిరంతరం కొనసాగాలి.

మానవ ప్రమేయ విపత్తులకు అడ్డుకట్ట వేయడం, పర్యావరణ పరిరక్షణకు కంకణ బద్దులు కావడం, పౌర సమాజం భాధ్యతాయుతంగా వ్యవహరించడం లాంటివి నష్టాన్ని భారీగా తగ్గిస్తాయని మరువరాదు. సహజ విపత్తులు జరగకుండా ఆపలేం, కాని మానవ ప్రమేయ విపత్తులు విరుచుకు పడడం ప్రమాదకరం, ఆక్షేపణీయం.

కరోనా సమయంలో కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను పరీక్షించడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం ఏఎంసీని మాత్రమే ఎంపిక చేశారు. ఆ వ్యాక్సిన్‌ను చాలామంది పేషెంట్ల మీద పరీక్షించిన తర్వాతే అది సమర్థంగా కరోనాను నియంత్రించగలదని నిర్ధరించారు.



### 'ప్రారంభంలో 32, 2017 నాటికి 250'

ఈ కళాశాల నిర్మాణానికి ముందు ప్రస్తుతం ఆంధ్రా మెడికల్ కళాశాల ఉన్న ప్రాంతంలో మద్రాస్ స్టాన్లీ మెడికల్ కాలేజీకి అనుబంధంగా లైసెన్సియేట్ మెడికల్ సర్టిఫికెట్ -ఎల్ఎంపీ కోర్సును ప్రస్తుత ఫిజియాలజీ ల్యాబ్‌లో నిర్వహించేవారట. మొదట్లో దానినే మెడికల్ స్కూల్‌గా పిలిచేవారట. ఈ స్కూల్ నిర్మాణాన్ని తొలుత మద్రాస్ ప్రభుత్వం ప్రారంభిస్తే ఆ తరువాత గోడె సంస్థాన జమీందార్లు పూర్తి చేశారు. ప్రారంభంలో మెడికల్ స్కూల్ భవనంలో ప్రారంభమైన వైద్య కళాశాలకు క్రమంగా అనుబంధ బోధన ఆసుపత్రులు వచ్చాయి.

### 132 పడకలతో ఏర్పాటైన

తొలి రోజుల్లో ఈ కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆరోగ్య కేంద్రం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)గా మారింది. 132 పడకలతో ఏర్పాటైన కేజీహెచ్ ప్రస్తుతం 1600 పడకల ఆసుపత్రి స్థాయికి ఎదిగింది. అలాగే విశాఖలో ఉన్న విక్టోరియా ఆసుపత్రి, మానసిక ఆరోగ్య వైద్యశాల, ఛాతి అంటువ్యాధుల ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఈఎన్టీ ఆసుపత్రి వంటివి ఆంధ్ర వైద్య కళాశాలకు అనుబంధ బోధనాసుపత్రులుగా వచ్చాయి. వీటన్నింటిలో 2500 వరకు పడకలు ఉన్నాయి. 1923లో 32 మంది విద్యార్థులతో ప్రారంభమైన వైద్య కళాశాల, 1990 సమయానికి 150 మందికి, 2017 నాటికి 250 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే స్థాయికి పెరిగింది. ఇక్కడ అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, వంటి విభాగాల్లో పురాతన మ్యూజియాలు ఉన్నాయి. అవయవదానం చేయాలంటూ ఏఎంసీ చాలా కాలంగా ప్రజల్లో అవగాహన తెచ్చే కార్యక్రమాలు విస్తృతంగా చేస్తోంది. ప్రస్తుతం 250 ఎంబీబీఎస్ సీట్లు, 350కి పైగా పీజీ సీట్లు కళాశాలకు ఉన్నాయి. తొలుత ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ వైద్య కళాశాల.. ప్రస్తుతం హెల్త్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉంది.




ఏఎంసీ పూర్వ విద్యార్థుల ఆర్థిక తోడ్పాటుతో.. వందేళ్ల ఉత్సవాన్ని పురస్కరించుకుని ఒక ప్రత్యేక భవన నిర్మాణం చేయాలని తలపెట్టారు. ఉత్తర అమెరికాలో స్థిరపడ్డ దాదాపు 2 వేల మంది పూర్వ విద్యార్థులు దాదాపు 30 కోట్లు, దేశీయంగా స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు మరో 20 కోట్ల రూపాయలు దీనికోసం సమకూర్చారు. 1.60 ఎకరాల విస్తీర్ణంలో ఐదు అంతస్తులతో అత్యాధునిక భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఏడు నెలల క్రితం పనులు ప్రారం భం కాగా, ఇప్పటికీ 80 శాతం పూర్తయ్యాయి. భూరి విరాళం అందించిన డాక్టర్ సదాశివరావు పేరును ఒక ఫ్లోరుకు పెడుతున్నారు. 20 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ఈ భవన నిర్వహణకు ఎలాటి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

### 250 మంది విద్యార్థులు


ప్రస్తుతం 250 మంది విద్యార్థులకు ప్రతీ ఏటా ఎంబీబీఎస్‌లో ప్రవేశం కల్పిస్తున్నారు. 1950 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా రూపాంతరం చెందింది. ప్రతీ ఏటా వివిధ విభాగాల్లో 363 మందికి పీజీ సీట్లను అందిస్తున్న పెద్ద కళాశాల్లో ఏఎంసీ ఒకటి. దేశంలో ఉన్న ఏడు పురాతన కళాశాలల్లో ఆంధ్రా మెడికల్ కళాశాల ఒకటి కావడం విశేషం. దీనికి అనుబంధంగా ఉన్న కేజీహెచ్ (కింగ్ జార్జి హాస్పిటల్)ను 1902లోనే ఏర్పాటు చేయడం గమనార్హం. 120 ఏళ్లుగా కేజీహెచ్ ఉత్తరాంధ్ర వాసులను ఆరోగ్య ప్రదాయనిగా ఉంటోంది. 202 మందికి సరిపోయే విధంగా మెన్స్ హాస్టల్స్ కూడా ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 1986 వరకు ఏయూకు అనుబంధంగా కొనసాగగా.. ఆ తర్వాత ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోకి వచ్చింది. ఆంధ్ర మెడికల్ కాలేజీలో ప్రస్తుతం ఎంబీబీఎస్ సీట్లు 250 ఉన్నాయి. పీజీ సీట్లు 363, సూపర్ స్పెషాలిటీ సీట్లు 48, కాలేజీలో ఉన్న డిపార్ట్‌మెంట్లు 34, ఏఎంసీ పరిధిలోని బోధనాస్పత్రులు 6 కాగా అధ్యాపకులు 350మంది ఉన్నారు. తొలి ప్రిన్సిపాల్‌గా కల్నల్ ఎఫ్‌జే అండర్సన్ పని చేయగా.. ప్రస్తుతం డాక్టర్ జి.బుచ్చిరాజు 71వ ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నారు.

### 'మహిళల దరఖాస్తులు తిరస్కరణ

అనాటమీ, ఫిజియాలజీ, బయోలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ విభాగాలతో ప్రారంభమైన ఈ కళాశాలలో తొలి సంవత్సరం 50 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తే...32 మందే ప్రవేశాలు పొందారు. ఇందులో తెలుగు జిల్లాలకు చెందిన విద్యార్థులకే ప్రాధాన్యం ఇచ్చారు. ప్రవేశాలు పొందిన వారిలో తొలి ఏడాది 59 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఏఎంసీ రికార్డులు చెప్తున్నాయి.రెండో ఏడాది ఒక మహిళ దరఖాస్తు చేసుకున్నారు. కానీ విమెన్ కోసం ప్రత్యేక గదులు, బాత్రూం వంటి సదుపాయాలు లేకపోవడంతో ఆమె దరఖాస్తును తిరస్కరించారు.ఆ తర్వాత కూడా సౌకర్యాల లేమి కారణంగా ఇక్కడ మహిళలకు ప్రవేశాలు కల్పించేవారు కాదు.

### వివిధ రాష్ట్రాల విద్యార్థులకు వేదిక

2017లో డాక్టర్ రాధ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలోనే దేశ విదేశాల్లో ఉన్నతస్థానాల్లో స్థిరపడిన




### ఎందరో మహోన్నతులు

ప్రపంచంలోని చారిత్రాత్మక విద్యాసంస్థల్లో ఆంధ్రా మెడికల్ కళాశాల ఒకటి. షార్ట్ కట్‌లో ఏఎంసీ అని పిలుచుకునే ఈ వైద్య కళాశాలలో చదివిన వారు దాదాపు 80 దేశాలలో ప్రసిద్ధ వైద్యులుగా పేరు గడిస్తున్నారు. అందుకే ప్రపంచ మేటి కళాశాలల్లో ఒకటిగా ఖచ్చితంగా చెప్పక తప్పని పరిస్థితి. 100 ఏళ్ల క్రితం డిప్లొమా మెడికల్ కోర్సు అందించే సాధారణ స్కూల్‌గా ప్రారంభమై ఇంతింతై వటుడింతై అన్నట్టు వందేళ్ల లో మహోన్నతంగా ఎదిగింది. ఇక్కడ నుంచి వైద్య పట్టా పొందిన వారు దిల్లీ ఎయిమ్స్ డైరక్టర్‌గా, ఐసీఎంఆర్కు డైరక్టర్ జనరల్‌గా పని చేసి గుర్తింపు పొందారు. భోపాల్ గ్యాస్ దుష్ప్రభావాలపై పరిశోధనలు చేసిన ఘనత ఈ వైద్యులదే. పలువురు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి పురస్కారాలను సైతం అందుకున్నారు.

ప్రపంచ ప్రఖ్యాత వైద్యులుగా రాణింపు..

కళాశాల వందేళ్ల చరిత్రలో సుమారు 20 వేల మంది ఆంధ్ర మెడికల్ కళాశాల నుంచి ఎంబీబీఎస్, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు ను అభ్యసించారు.

# వందేళ్ల ఆంధ్ర మెడికల్ కాలేజ్




**ఉత్తరాంధ్ర జిల్లాలకే కాకుండా అటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లకు పెద్దాసుపత్రిగా సేవలందిస్తున్న విశాఖలోని కింగ్ జార్జి ఆసుపత్రికి అనుబంధంగా.. 1923లో ఆంధ్ర వైద్య కళాశాల ఏర్పాటైంది. ఆంధ్ర మెడికల్ కాలేజ్.. విశాఖ కేజీహెచ్ పక్కనే ఉండే కళాశాల చాలా మందికి తెలియదు. అయితే వైద్యులకు మాత్రం చాలా గుర్తుండే కాలేజ్ ఇది. లక్షల మంది వైద్య విద్యార్థుల్ని తయారు చేసింది ఈ కళాశాల. పాతకాలపు విశాఖ స్థానికులకు కూడా ఈ కళాశాల గురించి అవగాహన ఉండదు. ఇక ఈ కాలేజ్ ఇప్పుడు వందేళ్లు పూర్తి చేసుకుంది.**

వందేళ్ల కిందట తెలుగువారి కోసం ప్రత్యేకంగా ఒక వైద్య కళాశాల ఉండాలంటూ అప్పటి మద్రాస్ ప్రభుత్వానికి తెలుగు ప్రజలు చేసిన విన్నపాలతో 1920లో తెలుగువారి కోసం మెడికల్ కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. అంతకు ముందు వరకు తెలుగు ప్రాంతాల్లో మద్రాస్ స్టాన్లీ మెడికల్ కాలేజ్ అనుబంధంగా లైసెన్సియేట్ మెడికల్ సర్టిఫికేట్ అనే కోర్సులు మాత్రమే ఉండేవి. వాటిని మెడికల్ స్కూల్స్ అనేవారు. “1902లో విశాఖలో మద్రాసు ప్రభుత్వం ప్రారంభించిన మెడికల్ స్కూల్ కు కొంత కాలం తర్వాత గోడె సంస్థాన జమీందార్లు సొంత భవనం నిర్మించి ఇచ్చారు. అయితే ఇందులో కొన్ని కారణాలు వల్ల ఎటువంటి కార్యకలాపాలు జరగకపోవడంతో దానిని...దానిని తాత్కాలిక ఆరోగ్య కేంద్రంగా మార్చారు. కొంత కాలానికి కొత్త సివిల్ హాస్పిటల్ భవనం నిర్మాణం కావడంతో, ఈ తాత్కాలిక ఆరోగ్య కేంద్ర భవనంలోనే1923లో ప్రారంభమైన ఆంధ్రా మెడికల్ కళాశాల ఎంతో మంది నిష్ణాతుల్కైన వైద్యులను ప్రపంచానికి అందించింది. ఇప్పటికీ ఆంధ్ర మెడికల్ కళాశాలలో సీటు రావడాన్ని ఓ గొప్ప విజయంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భావిస్తారు. 1923లో కేవలం 32 మంది వైద్య విద్యార్థులతో ఈ కళాశాల ప్రారంభమైంది. 1923 జూలై 19న మెడికల్ కళాశాలను అప్పటి మద్రాసు స్థానిక సంస్థల మంత్రి పానుగంటి రామఅయ్యంగర్ ప్రారంభించారు. ఈ కళాశాలకు తొలి ప్రిన్సిపాల్ గా లెఫ్టినెంట్ కర్నల్ ఫ్రెడ్రిక్ జాస్పర్ అండ్రూసన్ పని చేశారు”

## వైజాగపటం వైద్య కళాశాల

తొలుత వైజాగపటం వైద్య కళాశాల ఏఎంసీని ప్రారంభించిన కొత్తలో వైజాగపటం వైద్య కళాశాల అని పిలిచేవారు. బ్రిటీష్‌వాళ్లు విశాఖపట్నాన్ని అలాగే పిలిచేవారు. మద్రాసు యూనివర్సిటీకి అనుబంధంగా పని చేసిన ఈ వైద్య కళాశాలకు ముందుగా వైజాగపటం వైద్య కళాశాల అని పేరు పెట్టారు. అప్పట్లో విశాఖపట్నాన్ని ఆంగ్లేయులు వైజాగపటం అని పిలిచేవారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీ ప్రారంభమైన తర్వాత వైజాగపటం వైద్య కళాశాల ఏయూకి అనుబంధ కళాశాలగా మారింది. ఆ సమయంలో వైస్ ఛాన్సలర్ గా ఉన్న సీఆర్ రెడ్డి దీని పేరును ఆంధ్రా మెడికల్ కాలేజ్‌గా మార్చాలని మద్రాస్ ప్రభుత్వాన్ని కోరడంతో, 1940లో పేరు మారుస్తూ గెజిట్ విడుదల చేశారు. ఆ తర్వాత నుంచి ఈ కళాశాల ఆంధ్ర మెడికల్ కాలేజ్‌గానే ప్రసిద్ధి చెందింది. అందుకే ఉత్తరాంధ్రవాసులు విశాఖను వైజాగ్ అని కూడా పిలుస్తారు. 1940లో ఆంధ్రా మెడికల్ కళాశాలగా పేరు మారుస్తూ గెజిట్ జారీ చేశారు.


**(మిగతా 8వ పేజీలో)**






( 8వ పేజీ తరువాయి)

ఈ 20 వేల మందిలో సుమారు ఐదు వేల మంది వరకు విదేశాల్లో స్థిరపడ్డారు. అమెరికా, ఆస్ట్రేలియా, యూ కే లతో పాటు దాదాపు 80 దేశాల్లో ప్రముఖ వైద్యులుగా రాణిస్తున్న పలువురు ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థులమని చెప్పుకోవడానికి గర్వపడిన సందర్భాలు, ప్రపంచ వేదికలు ఎన్నో ఉన్నాయి. ఆంధ్ర మెడికల్ కళాశాల అలుమ్ని విద్యార్థులు రాజకీయ, సేవా, కళా రంగాల్లోనూ పేరు గడించారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎంతో మంది మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా విజయం సాధించిన నేపథ్యం ఆంధ్రా యూనివర్సిటీ కి ఉంది  ఈ కళాశాలలో వైద్యరంగంలో ఎంతో పేరు పొందిన కాకర్ల సుబ్బారావు, ఉలిమిరి రామలింగస్వామి, శ్రీపాద పినాకపాణి, డాక్టర్ వ్యాఘ్రేశ్వరుడు, డాక్టర్ బ్రహ్మయ్యశాస్త్రి, డాక్టర్ రాజారామ్మోహనరెడ్డి, డాక్టర్ రామలింగస్వామి వంటి వైద్యులు చదువుకున్న చోటే మేం చదువుకోవడం...ఇక్కడే ఉద్యోగాలు పొందడం, ఇప్పుడు వందేళ్ల సంబరాల్లో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది" అని సురేఖ చెప్పారు. పినాకపాణి వంటి వారు వైద్యంలోనే కాకుండా సంగీతంలో కూడా నిష్ణాతులుగా పేరు పొందారు.అనటమీ, బయో కెమిస్ట్రీ, కార్డియాలజీ...ఇలా 34 విభాగాల్లో ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రస్తుతం వైద్య విద్యను అందిస్తోంది.



**విశాఖ ఆంధ్రా వైద్య కళాశాలకు ఐఎస్ఓ ధృవీకరణ**

పూర్వ విద్యార్థుల చేయూతతోనే కళాశాల ఆవరణలో క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం 20 కోట్లు ఇచ్చేందుకు అంకానా ముందుకు వచ్చింది. ఈ పరిశోధన కేంద్రం ఏర్పాటైతే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రబలే వ్యాధులకు కారణాలు తెలుసుకోవడంతోపాటు, ఔషధ ట్రయల్స్, వైద్య పరిశోధనలు ముమ్మరం కానున్నాయి. దీని నిర్వహణ మొత్తం పూర్వ విద్యార్థుల సంఘమే చూసుకుంటోంది.మూడు రోజులపాటు జరిగే కళాశాల వందేళ్ల ఉత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ శతాబ్ది ఫైలాన్‌ను ఆవిష్కరించారు. సినీ పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ, ఇతర ప్రముఖులతో తెలుగు సాహితీ వైభవం పేరుతో ఈనెల 29 తేదీన ప్రత్యేక గోష్ఠి నిర్వహించారు. అదే రోజు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి ఆధ్వర్యంలో పాటల కచేరీ కూడా వందేళ్ల ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణ.. వందేళ్ల చరిత్ర కలిగిన ఏఎంసీలో వైద్య విద్యను అభ్యసించి దేశ, విదేశాల్లో స్థిరపడి కళాశాల ఖ్యాతిని ఇనుమడింపజేసిన వారి విశిష్టతను తెలియజేస్తూ.. ప్రత్యేక వీడియో రూపొందించి ఉత్సవాల్లో ప్రదర్శించారు.

– సత్యగోపాల్, హైదరాబాద్




గాయత్రి గుప్తా

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి

91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com

# 30.10.2023 నుంచి 04.11.2023 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారము ప్రారంభములోమనసు ఉల్లాసంగా ఉంటుంది. ప్రయాణాలు చేస్తారు. శారీరకశ్రద్ధసమర్థ్యము పెంచుకుంటారు .సాంఘిక సంబంధాలు మిత్రుల కలయిక ఆనందాన్నిస్తుంది. కుటుంబ పెద్దల ప్రోత్యాహంతో కొత్త నిర్ణయాలు.గుర్తింపు గౌరవం పెరుగుతాయ్.వారము మధ్యలోభాగస్వామి ఆరోగ్యముపై శ్రద్ధ, జాయింట్ వెంచర్స్ లో జాగర్త అవసరము.నిర్ణయాలు, జ్ఞాపకశక్తి, ఉపాసన, దేవాలయ సందర్శనలు, ఆధ్యాత్మిక దూర ప్రయాణాలుఉద్వేగాలకి గురివుతారు. మాటలవల్ల అపార్ధములు రాకుండా చూసుకోవాలి. స్థిరస్తి, భు అం శాలలో కొనుగోలు అమ్మకాలకి అలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారము ప్రారంభములోఇష్టమైన వస్తువుల కొరకు, ఆత్మీయ వ్యక్తుల కొరకు ఖర్చులు అధికము. అవి సంతృప్తిని ఇస్తాయివిద్యార్ధులకి విద్యపై ఆసక్తి పెంచుకోవాలి.ఉద్వేగములను అదుపు చేసుకోవాలి.కళాత్మకమైన రచనలు, కొత్త ప్రదేశములు ఆనందాన్నిస్తాయి. సంతానం విద్యాపరముగా ముందుకు వెడతారు. వారి పై ప్రత్యేక శ్రద్ధ. .ఆధ్యాత్మిక సందర్శన కై ఆకస్మిక ధనాన్ని వెచ్చిస్తారు. సోదరి సమానులని కలిసి వారి సలహాలు దీవెనలుతీసుకుంటారు. పాత ఋణములుచెల్లి స్తారు. ఆరోగ్యముబాగుంటుందిపోటీలలోనెగ్గేప్రయత్నాలుఅధికముచేస్తారు సంతానముతో కుటుంబసభ్యులతో వాగ్వాదములకి దూరము ఉండాలి.ఉపాసన తగ్గుతుంది.



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారముప్రారంభముఆర్ధికముగా,ఉల్లాసముగాఇష్టమైన కొత్త వస్తువులు కొంటారు.కొత్త సంగతులు తెలుస్తాయి. ధైర్యము పరక్రమము బాగుంటాయి. బంధువులను కలుస్తారు.ఆశించినవార్తలతోఆనందముగావిద్యార్ధులకి బాగుంటుంది.కమ్యూనికేషన్,జర్నలిజం రంగల్లో గుర్తింపు.గృహవాతావరణము కొంతచికాకులు, భూమి, స్థిరస్తిసంబంధఅంశాలలోఇబ్బందులుఇంటి సంబంధ పాత రిపేరులు చేయిస్తారు తల్లి గారితో, తోబుట్టువులతో అభిప్రాయాబేధములు లేకుండాచూసుకువాలి. .వారంతములో నూతన పధకములకి ఆలోచనా చేస్తారు.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోవృత్తిపరంగా దూర ప్రదేశాలకు నూతన ప్రయత్నాలు చేస్తారు,గృహ వాహన కొనుగోలు అంశముల పట్ల గట్టిగా కృషి చేస్తారుఆత్మీయ బంధువుల రాక, సందడి, ఉత్సాహంగాఉంటారు. ఖర్చులధికం.ఎదురుచూస్తున్న వృత్తిపరమైన వార్త, దూర ప్రదేశాలకు ఆహ్వానం, మిత్రుల కలయిక, ఆకర్షణీయంగా మాట్లాడి అందర్నీ ఆకట్టుకుంటారు.ఆర్ధిక అంశాలు అనుకూలంగా ఉంటాయిశ్రమ బాధ్యతలు అధికంగా ఉంటాయి అలంకరణ శ్రద్ధ పెరుగుతుంది. విద్యార్థులకు హాస్టల్ కొరకు ప్రయత్నాలు చేస్తారు. స్వగ్రామ ప్రయాణం కొరకు చర్చలు. భాగస్వామ్య అంశముల పట్ల తగు జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో రావలసిన రుణములను అందుకుంటారు.తండ్రి ఆరోగ్యం పైన శ్రద్ధ. ఆధ్యాత్మిక స్థల సందర్శన. ఖర్చులు అధికంగా ఉంటాయి. విందు వినోదాల్లో పాల్గొంటారు. చమత్కారంగా వింతగా విడ్డూరంగా మాట్లాడుతూ అందరినీ ఆకర్షించుకుంటారు గుర్తింపు గౌరవం పొందుతారు.దూర ప్రయాణాలు విదేశాల్లో ఉండే వ్యక్తులతో చర్చలు.విద్యార్థులు ఉన్నత విద్య కొరకే చేయు ప్రయత్నాలు, విశ్రాంతి కొరకు రిసార్టు మొదలైన ప్రదేశాలకు ప్రణాళికలు వేసుకుంటారు., శ్రమకి తగిన ఫలితాన్ని పొందుతారు. జాయింట్ వ్యాపారాలని విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తారు కంటి ఆరోగ్య విషయంలోశ్రద్ధతీసుకోవాలి.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ముఖ్యమైన పనులలో , ఆదాయములో, ఆరోగ్య అంశములలో కొంత ఆటంకాలు, బంధువులతో, ఆత్మీయ వ్యక్తుల విమర్శలకు గురికాకుండా మంచిగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి. భాగస్వామితో అపార్ధములు రాకుండా వ్యవహరించాలి. ప్రయాణం తాత్కాలికంగా వాయిదా పడతాయి. వాగ్దానాలు సమయానికి నిర్వర్తించడంలో కొంత ఆలస్యాలు .ఆహార విషయంలో ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాముఖ్యమైన పనులలో , ఆదాయములో, ఆరోగ్య అంశములలో కొంత ఆటంకాలు,బంధువులతో, ఆత్మీయ వ్యక్తుల విమర్శలకు గురికాకుండా మంచిగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి.



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంసామర్థ్యం బాగుంటుంది. ఆకర్షణీయంగా ఉంటారు. గుర్తింపు గౌరవం. వ్యాపారపరమైన నూతన నిర్ణయాలు.వృత్తిపరమైన అభివృద్ధి కొరకుశ్రమఅధికము.నిర్ణయాలుకొంతవరకుబాగుంటాయి, విదేశాలలో ఉండే బంధుమిత్రుల కలయిక. విద్యార్థులకు అభివృద్ధి. దూర ప్రదేశాల్లో ఉండే మిత్రులతో దీర్ఘకాలిక చర్చలు. వారం మధ్యలో వృత్తిపరంగా కొత్త వ్యక్తుల పరిచయాలు, సంతానానికి అభివృద్ధి కరంగా ఉంటుంది , వారి వల్ల మీ గుర్తింపు గౌరవం పెరుగుతుంది.ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి, మీ మాట విలువ బాగుంటుంది. పోటీలలో నెగ్గుతారు. శత్రువులపై ఆధిపత్యం.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోభాగస్వామ్య సంబంధాలు మెరుగుపడతాయి. సంతాన విద్యా నిమిత్తం ఖర్చులు, భాగస్వామికి గుర్తింపు గౌరవం.ముఖ్య వ్యవహారాల గురించి చర్చలు జరుగుతాయిఆదాయం బాగుంటుంది.కృషిశీలత పెరుగుతుంది శత్రువులపై ఆధిపత్యం సంపాదిస్తారు.ఆరోగ్యం బాగుంటుంది. ముఖ్య విషయాలలో వైద్యులను సంప్రదిస్తారు. ఖర్చులు అధికమైనప్పటికీ అనుకున్న సమయానికి రావలసిన ధనము చేకూరుతుంది. సాంఘిక సంబంధాలు మెరుగుపడతాయి. దూర ప్రయాణాలు చేస్తారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన ఆనందాన్నిస్తుంది. వారం మధ్యలో వాహన కొనుగోలుకై ప్రయత్నాలు.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాడ 1,2,3,4 పాదములు ఉత్తరషాడ 1వ పాదము

వారంప్రారంభంలోదూర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆహ్వానాలు అందుకుంటారు , గృహ సంబంధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకర్షనీయంగా సౌమ్యంగా మాట్లాడి అనుకున్న పనులు సాధిస్తారు.ఉపాసనబలం పెంచుకొని ప్రయత్నాలు చేస్తారు.సంతాన విషయంలో నూతన నిర్ణయాలు తీసుకుంటారు.మనసుఆహ్లాదకరంగా ఉంటుంది ఆత్మీయుల కొరకు ఖర్చులు అధికంగా ఉంటాయి.చిన్ననాటి మిత్రులను కలుస్తారు విందు వినోదాలు పాల్గొంటారు,ముఖ్యమైన సమావేశాలకు హాజరవుతారు. ఆభరణాల కొనుగోలుకే ఆసక్తి చూపిస్తారు.భాగస్వానికి దూర ప్రదేశాలలో నూతన వృత్తి కొరకు అవకాశాలు, విద్యార్థులకు విదేశీ విద్య ఽప్రయత్నాలు కొలిక్కి వస్తాయి.



## మకర రాశి

ఉత్తరషాడ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ట 1,2 పాదములు

వారం ప్రారంభంలో.విద్యార్థులు విద్య పైన శ్రద్ధ చూపిస్తారు. మీ చుట్టూ, వృత్తి పరంగా వాతావరణం కొంతవరకు అనుకూలంగాఉంటుంది. సాంఘిక వ్యవహారాలలో , సామాజిక సంబంధాలలో వీలైనంత నిదానం అవసరం. స్థిరాస్తుల విషయంలో నూతన పెట్టుబడుల కొరకు చేయి ప్రయత్నాలు పూర్తిస్థాయిలో కార్యరూ పం దాల్చడానికి సమయం పడుతుంది.నూతన విషయాలు తెలుసుకుంటారు, సమయానికి ఆహార స్వీకరణ ఉంటుంది. వాహన కొనుగోలు విషయంలో సోదరుని సంప్రదిస్తారు.సంతానముతో అభిప్రాయ భేదములు రాకుండా సమన్వయంతో ముందుకు వెళ్లాలి.



## కుంభ రాశి

ధనిష్ట 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోనూతన వృత్తి కొరకు చర్చలు సాగుతాయి ఇంటర్వ్యూఅభివృద్ధిని చూసి విమర్శించే వ్యక్తులు అధికంగా ఉంటారు. కృషి శీలతను పెంచుకోవాలి. ఆధ్యాత్మికముగా అసంతృప్తిని జయించి పుణ్యబలాన్ని పెంచుకోవాలి. ధైర్యంగా పరాక్రమంగా నిర్ణయాలు తీసుకుంటారు. కమ్యూనికేషన్ బాగుంటుంది మనసు ప్రశాంతంగాఉంటుంది. ప్రయాణాలు చేస్తారు.మిత్రులు సహకరిస్తారు..కొత్తవిషయాలునేర్చుకుంటారు.వ్యవసాయ అంశముల గురించి ఆలోచిస్తారు.విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. బంధువుల నుంచి ఆహ్వానాలందుకుంటారు. ఖర్చులను నియంత్రించుకోవాలి. స్వగ్రామ సందర్శనమీదఆసక్తికలుగుతుంది.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంఆదాయ విషయాల్లో సంతృప్తిగా ఉన్నప్పటికీ, మాట నిలుపుకునే విషయాలు, ఆకస్మిక ఖర్చులు, రావలసిన ధనం సమయానికి అందవలసిన అంశాలు ఆలస్యం. వారం మధ్యలోభాగస్వానికి నూతన అవకాశాలు.రుణములు తీసుకున్న వారుచెల్లిస్తారు. ఆరోగ్యంబాగుంటుంది.సంతానము వ్యక్తిగత అంశాలలోను మరియు అభివృద్ధి కరంగా ముందుకు వెళుతుంది. మీ పిల్లల విజయాలు మీకు కొంతవరకు ఆనందాన్ని స్థాయి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం వల్ల ఇతరులతో అపార్ధాలకు అవకాశం ఉంది.వ్యక్తిగత అంశములలో వైద్యులను సంప్రదిస్తారు.కమ్యూనికేషన్ బాగుంటుంది.